


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఆదిలాబాద్

మంచిర్యాల

నిర్మల్ - కొమరం భీం ఆసిఫాబాద్

గురువారం 06 నవంబర్ 2025 పేజీలు 04


ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రజలకు

# మెరుగైన వైద్య సేవలు అందించాలి

## - జిల్లా కలెక్టర్ రాజార్షి షా



**ఆదిలాబాద్ (నవంబర్ 5),సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆరోగ్య శాఖ, వైద్యాధికారులతో కలెక్టర్ బుధవారం సమావేశం నిర్వహించారు.ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణాలతో పాటు గ్రామీణ, మారుమూల ప్రాంతాల్లో ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని చికిత్సలు అందించాలని సూచిస్తూ, ఈ కార్యక్రమంపై ఆశా, ఏఎన్ఎమ్, అంగన్‌వాడీ సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అలాగే జిల్లాలో నమోదైన నవజాత శిశు మరణాలపై సమగ్ర విశ్లేషణ జరపాలని ఆయన సూచించారు. తల్లుల పోషకాహారం లోపం, గర్భధారణ సమయంలో అవసరమైన



సూచించారు. ఉట్నూర్, బోథ్, బేల, గాదిగూడ వంటి దూర ప్రాంతాల మహిళలు, ముఖ్యంగా గర్భిణీలు మెరుగైన వైద్యసేవల కోసం రిమ్స్ ఆసుపత్రికి తరలించే సౌకర్యం కల్పించాలని సూచించారు. జిల్లాలో ఐరన్‌లోపం అనీమియాతో బాధపడుతున్న మహిళలకు ప్రత్యేక వైద్యపరీక్షలు, వైద్యపరీక్షలు చేయించుకోకపోవడం, ఆరోగ్య సమస్యలు తలెత్తినప్పుడు సమయానికి చికిత్స అందకపోవడం వంటి కారణాల వల్ల తక్కువ బరువుతో పుట్టిన శిశువుల సంఖ్య పెరుగుతోందని కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. వైద్య, శిశు సంక్షేమ శాఖలు సమన్వయంతో ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించిన కలెక్టర్, ప్రతి పీహెచ్‌సీ, సబ్‌సెంటర్ స్థాయిలో తల్లుల ఆరోగ్య స్థితి, హీమోగ్లోబిన్ స్థాయిలు, ఆహారపు అలవాట్లు, ఐరన్ ఫోలిక్ యాసిడ్ వాడకం, పోషకాహార పంపిణీ వంటి అంశాలను సమీక్షించి హై రిస్క్ కేసుల జాబితా సిద్ధం చేయాలని సూచించారు. ప్రతి గర్భిణీ తల్లిని గుర్తించి, సమయానికి వైద్యపరీక్షలు చేయించుకోవడం, సరైన పోషకాహారం అందించడం వంటి విషయాల్లో సిబ్బంది చురుకుగా వ్యవహరించాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డా. రాథోడ్ నరేందర్, రిమ్స్ డైరెక్టర్ డా. జైసింగ్ రాథోడ్, వైద్యులు అనంత్ రావు, ఇతర వైద్యాధికారులు పాల్గొన్నారు.

# కామన్ పల్లిలో

## ఫారెస్ట్ చెక్ పోస్ట్ ప్రారంభించిన ఎఫ్డిఓ

**జన్నారం, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

కలప స్మగ్లింగ్ నిరోధానికి జన్నారం మండలం కామన్ పల్లి కడెం కాలువ పక్కన ఏర్పాటు చేసిన ఫారెస్ట్ చెక్పోస్టును బుధవారం జన్నారం ఎఫ్డిఓ



రామ్మోహన్ ప్రారంభించారు. గత కొంతకాలంగా గుట్టుచప్పుడు కాకుండా కవ్వాల్ అడవిలో నుంచి కొందరు స్మగ్లర్లు కలపను ఈ ప్రాంతం నుంచి తరలిస్తున్నారనే సమాచారం మేరకు ఈ చెక్ పోస్ట్ ను ప్రారంభించడం జరిగిందని ఎఫ్డిఓ రామ్మోహన్ తెలిపారు. ఇకనుంచి కలప అక్రమ రవాణాతోపాటు వన్య ప్రాణులను వేటాడితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని, వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టే ప్రసక్తే లేదని గ్రామస్తులనుద్దేశించి స్పష్టం చేశారు. ఈ ప్రారంభ కార్యక్రమంలో జన్నారం ఇన్చార్జి రేంజ్ ఆఫీసర్ మమత, ఇంధన్ పల్లి ఇంచార్జి రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ,సెక్షన్ ఆఫీసర్లు, బీట్ ఆఫీసర్లు, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నారు.

### తపాలాపూర్ స్మశాన వాటిక గదిలో కలప పట్టివేత

తాళ్లపేట రేంజ్ లోని తపాలాపూర్ గ్రామంలో బుధవారం సెక్షన్ ఆఫీసర్ రహీదా ఫర్వీన్, బేస్ క్యాంపు వాచర్ తో కలిసి తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్మశాన వాటికలో తాళం వేసి ఉన్న గదిని తెరిచి చూడగా లోపల ఒక విలువైన కలప దుంగ దొరికిందని, దాని విలువ 6466 రూపాయలు ఉంటుందని తాళ్ల పేట రేంజ్ ఆఫీసర్ సుష్మారావు తెలిపారు. అక్రమంగా కలపను నిల్వ చేసిన వ్యక్తులను త్వరలో గుర్తించి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సుష్మారావు తెలిపారు.

అంతరాష్ట్ర పశువుల

# అక్రమ రవాణా ముఠాను

## అరెస్ట్ చేసిన ఎస్. ఐ ఇమ్రాన్



2లో

# 150 మస్టర్ల నిబంధనను

## పెడచెవిన పెట్టిన గుర్తింపు సంఘం

**- కార్మికులను తొలగించేందుకు యాజమాన్యంతో కుమ్మక్కైన గెలిచిన సంఘాలు - సిఐటియూ నాయకులు**

**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

కార్మికులను విధుల్లోంచి శాశ్వతంగా తొలగించేందుకు గెలిచిన సంఘాలు యాజమాన్యంతో కుమ్మక్కయ్యాయని సిఐటియూ నాయకులు ఆరోపించారు. బుధవారం కాసిపేట 2 గని పై నిర్వహించిన సమావేశంలో బ్రాంచ్ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్ వెంకటస్వామి, అల్లి రాజేందర్ లు మాట్లాడుతూ పాలసీ విధానమైన ఒప్పందాలను సింగరేణి యాజమాన్యంతో చర్చించడానికి చైర్మెన్ తో మార్చి నెలలో జరిగిన స్ట్రక్చర్ సమావేశంలో గైర్హాజరును తగ్గించడానికి 150 మస్టర్ల నిబంధన విధిస్తామని గుర్తింపు సంఘం ఏఐటియుసి ముందు ప్రస్తావించినా, ఆరోజు స్పందించకపోవడం వలన నేడు యాజమాన్యం ఈ సర్కులర్ను తీసుకువచ్చిందని మండిపడ్డారు. ఇందులో 150 మస్టర్లే కాకుండా 190 చేయకపోయినా చార్జీషిట్ ఇచ్చే విధంగా ఉన్న విధానాన్ని వెనక్కు తీసుకోవాలని



మిగితా. 2లో

# బెల్లంపల్లి పెద్దబుగ్గ ఆలయానికి కార్తీక శోభ

**బెల్లంపల్లి, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**



మంచిర్యాల జిల్లాలోని బెల్లంపల్లి మండలం కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల చారిత్రాత్మక శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవాలయం బుధవారం కార్తీక శోభతో కళకళలాడింది. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తులు కోనేరులో పుణ్య స్నానాలు ఆచరించారు, భక్తి పార్వస్యంతో పిల్లలు, పెద్దలతో కలిసి స్వామివారికి ఆలయంలో అభిషేకం చేశారు. ఆలయ ఆవరణలో పెద్ద సంఖ్యలో మహిళలు కార్తీక దీపాలు వెలిగించారు. ( మిగితా..2లో )

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రచారం చేసిన మంత్రి జూపల్లి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్ :**

హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు మద్దతుగా ప్రచారం ఊపందుకుంటోంది.రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క స్థానిక నాయకులతో కలిసి బుధవారం బోరబండ డివిజన్‌లో ప్రచారం చేపట్టారు.మహిళలతో కలిసి సుగుణక్క ఇంటింటా ప్రచారం చేస్తూ ఓటర్లకు కరపత్రాలు పంపిణీ చేస్తూ కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కు ఓటేయాలని కోరారు. మహిళలు, వృద్ధులను ఆప్యాయంగా పలకరిస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తుకు ఓటేయాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేదలకు ఇందిరమ్మ ఇల్లు,ఆ ఇంటికి విద్యుత్ వెలుగులు వచ్చాయని చెప్పారు.హైదరాబాద్‌ను విశ్వనగరంగా, ట్రాఫిక్ రహిత రాజధానిగా మార్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని చెప్పారు.బీజేపీ, బీఆర్ఎస్ పార్టీల మాటలు నమ్మి మోసపోవద్దని,కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సుగుణక్క కోరారు.

సూర్య www.suryaa.com
గురువారం 06 నవంబర్ 2025

# 150 మస్టర్ల నిబంధనను పెడచెవిన పెట్టిన గుర్తింపు సంఘం

## - కార్మికులను తొలగించేందుకు యాజమాన్యంతో కుమ్మక్కైన గెలిచిన సంఘాలు - సిఐటియూ నాయకులు

**మొదటి పేజీ తరువాయి...**

సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియుగా డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇటీవల పత్రికల్లో గుర్తింపు ప్రాతినిధ్య సంఘాల నాయకులు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామంటూ చెప్పి కార్మికుల నుండి వస్తున్న వ్యతిరేకతను గమనించి ఇప్పుడు వ్యతిరేకించడం వారి ద్వంద్వ విధానానికి నిదర్శనమని కార్మికులు గమనించాలన్నారు. ఒక నెలలో 16/20 మస్టర్లు లేకుండా కౌన్సిలింగ్ నిర్వహిస్తామని చెబుతున్న అధికారులు అన్ని నెలలు సక్రమంగా చేసిన ఒక నెల విధులు సరిగ్గా నిర్వహించకపోయిన వారికి కౌన్సిలింగ్కు రావడం వలన మనోవేదనకు గురవుతారని యాజమాన్యం ఈ విషయంపై పునరాలోచించాలన్నారు. ముఖ్యంగా గెలిచిన సంఘం నాయకులు జనరల్ షిఫ్ట్ లలో ఉంటూ గనులలోకి దిగకుండా ఉండడం విజిలెన్స్ అధికారులకు కనబడడం లేదని, వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. గత నెలలో చైర్మన్ వద్ద జరిగే స్ట్రక్చర్ సమావేశంలో అపరిష్కృత సమస్యలను ప్రస్తావించకుండా బహిష్కరించి రావడం మూలంగానే సమస్యలు పెండింగ్ ఉన్నాయని, వాటి వల్ల కార్మికుల్లో వ్యతిరేకత రావద్దని ఇప్పుడు ధర్నాల పేరుతో ముందుకు రావడం సరైనది కాదని ఇప్పటికైనా అన్ని సంఘాలను కలుపుకొని యాజమాన్యంపై పోరాటానికి పిలుపునివ్వాలని సూచించారు. యాజమాన్యమిచ్చే ప్రతి సర్క్యులర్ తమ గొప్ప అని చెప్పుకుంటున్న ఏఐటియుసి నాయకులు మైనింగ్ స్టాఫ్ కు వన్ టైం సెటిల్మెంట్ కింద ఇచ్చిన సూటబుల్ జాబ్ సర్క్యులర్, డిస్మిస్ చేయడానికి యాజమాన్యం తాజాగా తీసుకువచ్చిన సర్క్యులర్ ను తమ గొప్ప అని ఎందుకు చెప్పడం లేదని ప్రశ్నించారు. కోడ్ ఆఫ్ డిసిప్లెన్ లో గెలిచిన సంఘం కూడా గేటు మీటింగ్లో పెట్టవద్దని ఉన్నదని ఈ విషయం అధికారులు గమనించాలని, కేవలం సిఐటియు సమావేశాలు పెట్టినప్పుడే గేటు మీటింగ్లు మైక్ సెట్ లు వేయడానికి అత్యుత్సాహం చూపుతున్న కొందరు అధికారులు తమ పద్ధతి మార్చుకోవాలని గెలిచిన సంఘం కూడా మైక్ పట్టుకొని గేటు మీటింగ్ నిర్వహించకూడదని కూడా డిస్మిన్లో ఉన్నదన్న సంగతి గుర్తుంచుకోవాలని సూచించారు. చలికాలం వచ్చినప్పటికీ కార్మికులకు ఇప్పటి వరకు గరం కోట్లు ఇవ్వలేదని, నాణ్యతలేని చేతిగ్లౌజులు ఇస్తుంటే ప్రశ్నిస్తే ఎక్కడ గనులలోకి దిగమంటారోనని గెలిచిన సంఘం నాయకులు పక్కకు వెళుతున్నారని, పైగా ప్రతిపక్ష యూనియన్ కు చెందిన కార్యకర్తలను ఇబ్బంది పెట్టేలా చేస్తున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పిట్ సెక్రటరీ బుద్ధ సురేష్, నామాని సురేష్, వి సాగర్, పంబాల హనుమంతు, కటకం రమేష్, డి గోపాలకృష్ణ, విద్యాసాగర్, రాజ్ కుమార్, అనిల్, హరీష్, శరన్, శివ, పి శరణ్, కమలాకర్ గని కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా గురునానక్ జయంతి వేడుకలు

**వాంకిడి, నవంబర్ 5,సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్లో బుధవారం సిక్కు మత స్థాపకుడు గురు నానక్ దేవ్జీ 556వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు



అశోక్ మహుల్కర్ మాట్లాడుతూ ు గురునానక్ మానవ సమాజానికి సమానత్వం, సత్యం, నీతి మార్గాలను చూపించిన మహానుభావుడని అన్నారు. సిక్కు మతాన్ని స్థాపించి ప్రజలను ఏకం చేసిన గురునానక్ మనిషి మతం, జాతి, వర్గం తేడా లేకుండా అందరికీ సేవ చేయాలని ఉపదేశించారని పేర్కొన్నారు.1469లో పాకిస్తాన్లోని తల్వాండి గ్రామంలో గురునానక్ జన్మించారని, ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈ వేడుకలను పవిత్రంగా జరుపుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్, భారతీయ బౌద్ధ మహాసభ మండల అధ్యక్షులు దుర్గం దుర్గాజీ, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజి దుర్గే, రాజేశ్వర్ ఉప్రే, ఉపాసకులు శ్యామ్ రావు దొండుజి దుర్గే, నాయకులు కోబ్రగడే చంద్రమణి, జైపాల్, మహేష్, అన్నారావు, జాడే వెంకటి, కోబ్రగడే సురేష్, తిరుపతి, చునార్కర్ బాలు, కార్తీక్, సంతోష్, ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్లంపల్లి పెద్దబుగ్గ ఆలయానికి కార్తీక శోభ

**మొదటి పేజీ తరువాయి...**



జిల్లాలోని మంచిర్యాల, బెల్లంపల్లి, లక్సెట్టిపేట, మందమర్రి, తాండూర్, నెన్నెల, కన్నెపల్లి, భీమిని, కాసిపేట, ఆసిఫాబాద్, కొమరంభీం జిల్లాలోని రెబ్బెన, తిర్యాణి, దహేగాం తదితర మారుమూల మండలాలతో పాటు గ్రామాలకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో చేరుకొని శ్రీ బుగ్గ రాజరాజేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కె. సతీష్ శర్మ, సహాయక అర్చకులు గట్టు శ్రీనివాస్ల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే మందమర్రికి చెందిన శివరామకృష్ణ భజన మండలి ఆధ్వర్యంలో కార్తీక పురాణ పారాయణం, భజనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. కార్తీక దీపోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక అభిషేకంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం వరకు భజన కార్యక్రమాలు కొనసాగాయి. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసీపీ ఏ. రవికుమార్, ఆలయ కమిటీ చైర్మన్ మాసాడి శ్రీదేవి,ఆలయ ఈ వో బాపురెడ్డి, బెల్లంపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, కన్నాల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ జిల్లపల్లి స్వరూప, టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మున్నూరి చంద్రయ్య, మున్నూరు కాపు సంఘం నాయకులు మున్నూరి బాలకృష్ణ, మున్నూరి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర పశువుల అక్రమ రవాణా ముఠాను అరెస్ట్ చేసిన ఎస్. ఐ ఇమ్రాన్

**నేరడగొండ నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

అంతర్రాష్ట్ర పశువుల అక్రమ రవాణా రాకెట్ దొంగలను పట్టుకొని అరెస్ట్ చేసినట్లు ఎస్ ఐ. ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. పోలీసులు తెలిపిన తెలిపిన వివరాల ప్రకారం మహారాష్ట్రలోని గాద్చందూర్ చెందిన ఇమ్రాన్ బాబు షేక్ అలాగే ఇచ్చోడకు చెందిన మహమ్మద్ జాకీర్ ఒక వ్యవస్థీ కృత నేర రవాణా రాకెట్ ను నడుపుతున్నారని పోలీసులు తెలిపారు. వీరు అదిలాబాద్ జిల్లాలోని గ్రామాలలో పశువులను దొంగిలించి మహ్మద్ ఇమ్రాన్ కు చెందిన వాహనము ద్వారా అనంతపూర్ నుండి కొచ్చిన్ లోని మహేంద్ర త్రిమూర్తి వద్దకు తరలిస్తారని తెలిపారు. అక్కడ ఎద్దులను ఎక్కువ దొరక విక్రయించే వారని వారికి తపాన్ అనే సెథ్, అస్లాం, మహబూబ్ అలీ ఖురేషి సహాయం చేసే వారు అని ఎస్ఐ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు. గత సోమవారం 3.11. 25 నాడు మహమ్మద్ జాకీర్ షేక్ ఇమ్రాన్ ఇచ్చోడ మార్కెట్ నుండి 16 ఎద్దులను కొనుగోలు చేసి అదనంగా మూడు ఎద్దులను దొంగలించారు. మహమ్మ ద్ ఇమ్రాన్ వాహనంలో వాటిని కొచ్చిన్ కు తరలిస్తుండగా పోలీసులకు అందిన ముందస్తు సమాచారం మేరకు టోల్ ప్లాజా వద్ద ఈ అక్రమ రవాణా ముఠాను అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. అందులో ఎనిమిది మందిని పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించామని ఇద్దరు పరారీలో ఉన్నారని ఎస్ ఐ ఇమ్రాన్ ఖాన్ తెలిపారు .



### వైభవోపేతంగా కొనసాగుతున్న ఆడెల్లి అమ్మవారి

# పునఃప్రతిష్ఠాపన కత్రువు



**సారంగాపూర్,నవంబర్ 6,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రసిద్ధ దేవాలయం అడెల్లి మహా పోచమ్మ అమ్మవారి పునః ప్రతిష్టాపన పూజాది కార్యక్రమాలు వైభవోపేతంగా కొనసాగుతున్నాయి.దాదాపు 6 కోట్ల 60 లక్షల వ్యయంతో నిర్మించిన నూతన ఆలయంలో అమ్మవారిని పునః ప్రతిష్టాపించేందుకు సోమవారం నుండి పూజాది కార్యక్రమాలు ప్రారంభంవ్వగా బుధవారం రోజు పునః ప్రతిష్టాపన కార్యక్రమాలలో భాగంగా నూతన విగ్రహాలకు శతాధిక ప్రతిష్టాపనచార్యులు గురుమంచి చంద్రశేఖర శర్మ,ఆధ్వర్యంలో నిత్య విధి,చండీ హెూమం,ఫల,పుష్పదివాసం కార్యక్రమాలను నిర్వహించారు.గురువారం రోజు నిత్య విధి,చండి హెూమం,మూల మంత్ర హెూమం,ప్రతిష్టంగా హెూమాలు, సామూహిక కుంకుమార్చన,శయ్యదివాసం కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ఆలయానికి వస్తున్న భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. పునఃప్రతిష్టాపన చివరి రెండు రోజులు భక్తులు అశేషంగా తరలివచ్చే అవకాశం ఉండడంతో తగిన ఏర్పాట్లను చేయనున్నట్లు ఆలయ ఇన్చార్జ్ఈవో భూమయ్య తెలిపారు.బుధవారం రోజు ప్రముఖ పారిశ్రామికవేత్త అల్లోల మురళీధర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని అడెల్లి,కౌట్ల( బి ),మలక్ చించోలి,సారంగాపూర్,జాం,తదితర గ్రామాలకు చెందిన అమ్మవారి భక్తులు,మాలాధారణ స్వాములు స్వచ్ఛందంగా సేవా కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు.

### అమ్మవారి పునఃప్రతిష్టాపన కార్యక్రమాలను నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు - ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్



అమ్మవారి పునః ప్రతిష్టాపన కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని,అన్ని పూజాది కార్యక్రమాలలో భక్తులను భాగ్యసామ్యం చేస్తూ పూజాది కార్యక్రమాలను వైభవోపెతంగా నిర్వహిస్తున్నామని ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్ అన్నారు.



అమ్మవారి పునః ప్రతిష్టాపన కార్యక్రమాలలో భాగంగా గురువారం రోజు నిత్య విధి,చండి హెూమం, మూల మంత్ర హెూమం,ప్రతిష్టంగా హెూమాలు, సామూహిక కుంకుమార్చన, శయ్యదివాసం,శుక్రవారం రోజు యంత్ర విగ్రహ ప్రాణ ప్రతిష్ట,మహా నివేదన,పూర్ణ హతి,కుంభాభిషేకం,సహస్ర కళాశాభిషేకం, ప్రథమ పూజ హారతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలను నిర్వహించినునట్లు శతాధిక ప్రతిష్టాపనచార్యులు గురుమంచి చంద్రశేఖర శర్మ,తెలిపారు.అడెల్లి పోచమ్మ అమ్మవారు, ద్వారపాలకులు,అష్టదిక్పాలకులు,పోతారాజు,సహస్ర కలశాలు,మహా లక్ష్మి అమ్మవార్లను పునః ప్రతిష్టాపించనునట్లు వెల్లడించారు.

### అప్రతి ఊరిలో కోతుల నివారణ ర్యాలీ

## తీయాలి... పెరక గంగాధర్

**ఖానాపూర్ టౌన్ నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్**

ప్రతి ఊరిలో కోతుల నివారణ ర్యాలీ తీయాలని కోతుల నివారణ ఉద్యమకారుడు పెరక గంగాధర్ అన్నారు.ఆదివారం ం కోతుల నివారణ ఉద్యమ నిర్మాణ కర్త అమంద శంకర్తో కలిసి ఆయన వివిధ గ్రామాల ప్రజలను కలిసి, కోతుల నివారణ ఉద్యమ అవశ్యకతను వివరించారు.



## గోదావరిలో కార్తీక మాస పుణ్య స్నానాలు

### - కిటకిటలాడిన గోదావరి నది

**సోన్, నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్:**



కార్తీక పౌర్ణమి సందర్భంగా బుధవారం మండల కేంద్ర సమీపంలో గల పవిత్ర గోదావరి నదిలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పుణ్య స్నానాలు ఆచరించారు. ఈ సందర్భంగా మహిళలు దీపాలను గోదావరి నదిలో విడిచిపెట్టారు. భక్తులు శివ లింగాలను గోదావరి మట్టితో తయారుచేసి ప్రత్యేక పూజలు చేసి మొక్కులు, చెల్లించుకున్నారు. పూజారులకు బియ్యం దీపం, కట్న కానుకలు దానంగా ఇచ్చారు. భక్తులకు పూజారులు ఆశీర్వాదం చేశారు. భక్తులు, మహిళలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం కార్తీకమాసంలో గోదావరి నదికి పుణ్య స్నానాలు ఆచరించడానికి నిర్మల్ జిల్లాలోని చుట్టుపక్కల గ్రామాల నుండి అధిక సంఖ్యలో వచ్చారు. గోదావరి నది భక్తులతో కిటకిటలాడింది.

# అటవీ అధికారులు పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

## ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లు పట్టివేత

**జన్నారం, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం ఇంధన్ పల్లి రేంజ్ పరిధిలోగల కలమడుగు బీట్ లో నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను తమ సిబ్బంది పట్టుకోవడం జరిగిందని ఇంధన్ పల్లి ఇంచార్జ్ రేంజ్ ఆఫీసర్ లక్ష్మీనారాయణ



తెలిపారు. ఎఫ్డిఓ రామ్మోహన్ కు అందిన సమాచారం మేరకు అడవిని ఆనుకొని ఉన్న వాగులో నుంచి ఇసుకను తరలిస్తున్నట్లు సమాచారం రావడంతో తమ సిబ్బంది మాటు వేసి పట్టుకోవడం జరిగిందని లక్ష్మీనారాయణ తెలిపారు. పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు మురిమడుగు కు చెందిన కోవా నవీన్, ఆడాయి మాణిక్ రావ్ ల దని గుర్తించడం జరిగిందని ఆయన తెలిపారు. పట్టుకున్న వారిలో ఇంధన్ పల్లి సెక్షన్ ఆఫీసర్ రవి, బీట్ ఆఫీసర్ రాజేశ్వర్, బేస్ క్యాంప్ సిబ్బంది ఉన్నట్లు తెలిపారు.

### తలమడుగు శ్రీవారి ఆలయంలో

# కార్తీక పౌర్ణమి వేడుకలు

**తలమడుగు నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్:**

కార్తీక మాసంలో భక్తిశ్రద్ధలతో ఆ దైవాన్ని కోలుస్తే ఆ దైవాజ్ఞ వారి ఇంటిల్లిపాదిపై ఎల్లవేళలా ఉంటుందని ఆలయ అర్చకులు కళ్యాణయ్య




అన్నారు. తలమడుగు మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కార్తీక పౌర్ణమి వేడుకల్లో భాగంగా గత నెల రోజుల నుంచి చాలామంది గ్రామస్తులు కార్తిక స్థానాన్ని తెల్లవారుజామున చేసి స్వామివారిని దర్శించుకునేవారు. అదేవిధంగా బుధవారం చివరి రోజు కావడంతో



తెల్లవారుజామున 4 గం.టల నుంచి స్వామివారి సేవలో కార్తీకమాస వేడుకలను ప్రత్యేక పూజలతో పాటు దీపారాధన తులసి పూజ గోపూజ నిర్వహించారు హరే రామ హరే రామ మా కృష్ణ కృష్ణ హరే రామ అనే నాదంతో తెల్లవారుజాము నుంచే గ్రామమంతా ఓ పండగ వాతావరణం నెలకొంది. శ్రీవారి పల్లకినీ పురవీధుల గుండా భజన కీర్తనలతో ఊరేగించారు. ఈ కార్యక్రమంలో వందలాది సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

# కడుపు నొప్పితో విద్యార్థి మృతి

**నెన్నెల, నవంబర్ 05, మేజర్ న్యూస్:**

మండలంలోని ఆవడం గ్రామానికి చెందిన బేతు వర్షిత్ సాయి 14 అనే విద్యార్థి కడుపు నొప్పితో బుధవారం మృతి చెందినట్లు ఎస్సై ప్రసాద్ తెలిపాడు. మృతుని తండ్రి తెలిపిన వివరాల ప్రకారం మంగళవారం గ్రామంలోని అమ్మమ్మ తాతయ్య దగ్గరికి వచ్చి వారి ఇంట్లో బిర్యానీ రైస్ చికెన్ తో భోంచేసి ఇంటికి వచ్చాడ న్నాడు. రాత్రి మళ్లీ ఇంట్లో పప్పుతో అన్నం తిని పడుకున్నాడని తెలిపాడు. ఉదయం మూడు గంటల సమయంలో మృతుడు కడుపునొప్పి వస్తుందని కుటుంబ సభ్యులకు తెలుపగా స్థానిక ఆర్ఎంపీ వైద్యున్ని పిలిపించి చూపించగా మంచిర్యాల ఆస్పత్రికి తీసుకెళ్లాలని సూచించడంతో మంచిర్యాల ఆసుపత్రికి తీసుకుపోయినట్లు తెలిపాడు. అక్కడ వైద్యులు సైతం ఉన్నత వైద్యం కోసం కరీంనగర్ తీసుకువెళ్లాలని సూచించగా కరీంనగర్ వెళ్తూ ఉండగా మార్గమధ్యంలో అంబులెన్స్ లోనే మృతి చెందాడనీ తండ్రి తెలిపినట్టు పేర్కొన్నాడు. మృతుని తండ్రి బేతు కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ వెల్లడించారు.



### నూతన షావల్ ప్రారంభించిన

# - శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్

**శ్రీరాంపూర్, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ సుమారు నాలుగు కోట్ల 51 లక్షల విలువగల 6.5 క్యూబిక్ మీటర్స్ హైడ్రాలిక్ షావల్ ను బుధవారం శ్రీరాంపూర్ ఉపరితల గనిలో ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్



మేనేజర్ మాట్లాడుతూ, సింగరేణి సంస్థలో నూతన యంత్రాలను తీసుకువచ్చి వాటి ద్వారా బొగ్గు ఉత్పత్తిని పెంచడానికి చర్యలు తీసుకోవాలని, అందులో భాగంగా శ్రీరాంపూర్ ఉపరితల గనిలో నూతన షావల్ యంత్రాన్ని ప్రారంభించడం జరిగిందని, ఈ యంత్రం ద్వారా ఒక రోజుకు 8500 క్యూబిక్ మీటర్ల ఓబి మట్టిని తీయగలిగే సామర్థ్యం ఉందని, ఈ యంత్రాన్ని సమర్థ వంతంగా ఉపయోగించి శ్రీరాంపూర్ ఏరియా యొక్క నిర్దేశిత లక్ష్యాన్ని సాధించాలని తద్వారా ఏరియా లక్ష్యం చేరుకోవడానికి సులభతరం అవుతుందని, కావున ఉద్యోగులందరూ రక్షణతో కూడిన ఉత్పత్తి ఉత్పాదకతను సాధించటానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో



గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, ఇన్చార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, ఉపరితలగని ప్రాజెక్ట్ ఆఫీసర్ చిప్ప వెంకటేశ్వర్లు, గని మేనేజర్ ఐ. శ్రీనివాస్, ప్రాజెక్టు ఇంజనీర్ యం. నాగరాజు, గని రక్షణాధికారి శ్రీధర్, ఎస్ ఈ విజయేందర్ రెడ్డి, గుర్తింపు సంఘం నాయకులు మోతే లచ్చన్న, బద్రి బుచ్చయ్య ఇతర అధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

# సనాతన ధర్మాన్ని పాటిస్తూ ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలి

### - పూజారి డింగరి కృష్ణ కాంతాచార్యులు,
### - పట్టణ ఎస్సై రాజశేఖర్

**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

సనాతన ధర్మాన్ని పాటిస్తూ, ప్రతి మనిషి తనలోని స్వార్థం, ఈర్ష్య, ద్వేషాలను మానుకొని స్వచ్ఛమైన చిత్తంతో ఆధ్యాత్మికత వైపు అడుగులు వేయాలని పంచముఖి హనుమాన్ ఆలయ పూజారి డింగరి కృష్ణ కాంతాచార్యులు, పట్టణ ఎస్సై



రాజశేఖర్, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బండారు సూరిబాబు లు కోరారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని బుధవారం పట్టణంలోని పంచముఖి హనుమాన్ ఆలయం నుండి బెల్లంపల్లి మండలంలోని బుగ్గ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం వరకు చేపట్టిన పాదయాత్రకు ముందు పంచముఖి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ, సనాతన ధర్మాన్ని పాటిస్తూ, ఆధ్యాత్మికత వైపు నడుస్తూ, భక్తి భావాన్ని పెంపొందించుకుని సనాతన ధర్మాన్ని ఆచరించాలని కోరారు. భగవంతుని ఆరాధన, ధ్యానం, మనస్సును శాంతింపజేయడం ద్వారా భక్తి భావం పెరిగిపోతుందని, సనాతన ధర్మం ద్వారా మానవజాతికి శాశ్వత శాంతి, ఆనందం, సాధ్యమయ్యే విద్యా మార్గాన్ని అందిస్తుందని అన్నారు. ఈ సందర్భంగా పాదయాత్రలో పాల్గొన్న భక్తులకు భగవద్గీత ప్రస్తకాలను, పండ్లను పంపిణీ చేసి పాదయాత్ర బృందాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు రామటెంకి దుర్గరాజ్, మార్త కుమార స్వామి, చెలిమేటి చంద్రమౌళి, కొలేటి శివప్రసాద్ లతో పాటు స్థానిక భక్తులు పాల్గొన్నారు.




# నేటి నుండి 11వ జోనల్ స్థాయి క్రీడలు

### - క్రీడా పోటీలకు ఏర్పాట్లు పూర్తి
### డిసిఓ రావుల ప్రశాంతి

**సోన్, నవంబర్ 5 సూర్య మేజర్ న్యూస్:**

నేటి నుండి లెఫ్ట్ పోచంపాడ్ సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల, కళాశాల యందు 11వ జోనల్ స్థాయి పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నట్లు బుధవారం లెఫ్ట్ పోచంపాడు గురుకుల పాఠశాల ప్రిన్సిపల్, డిసిఒ రావాల.



ప్రశాంతి తెలిపారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ,



రెండవ జోన్ (బాసర జోన్)పరిధిలోని ఆదిలా బాద్, నిజామాబాద్ జగిత్యాల, నిర్మల్ జిల్లాలో గల 14 బాలికల గురుకుల పాఠశాలలలో చదువుతున్న ఐదవ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు విద్యార్థినిలు పాల్గొంటున్నారని అన్నారు. ఒక్కో పాఠశాల నుండి 85 మంది విద్యార్థులు, ముగ్గురు ఉపాధ్యాయులు పీఈటీలు వస్తున్నట్లు పేర్కొన్నారు. ఇట్టి క్రీడలు అండర్ 14 , 17 , 19 విభాగాలలో కబడ్డీ, కొకో ,వాలీబాల్, హాండ్ బాల్, బాల్ బ్యాడ్మింటన్, టెన్ని కైట్, క్యారం, చెస్, అథ్లెటిక్స్ తో కలిపి 9 రకాల క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు. 1190 విద్యార్థులు, సిబ్బందికి వసతితో, పాటు ప్రత్యేక మెనును ఏర్పాటు చేస్తున్నామన్నారు. జోనల్ స్థాయి క్రీడలను పి డి నీరజ, పీ ఈ టీలు ఉదయశీల, సుస్మిత నిర్వహిస్తారని తెలిపారు. ఈ క్రీడలకు రెండవ జోన్ జోనల్ ఆఫీసర్ జి. పూర్ణచందర్ రావు ముఖ్య అతిథిగా వస్తున్నట్లు తెలిపారు.

# ఋష్యమూక పర్వతంలో ఘనంగా కార్తీక దీపోత్సవం

**రామకృష్ణాపూర్, నవంబర్ 05, సూర్య మేజర్ న్యూస్**

మందమర్రి మండలం బొక్కలగుట్టలోని ఋష్యమూక పర్వతం వద్ద బుధవారం కార్తీక పౌర్ణమి సందర్భంగా కార్తీక దీపోత్సవం వైభవంగా జరిగింది. తెల్లవారుజామున నుంచే భక్తులు భారీగా తరలివచ్చి "గోవింద... గోవింద..." నినాదాలతో గిరిప్రదక్షిణలో పాల్గొన్నారు. పర్వత శిఖరంపై ఉన్న బాలాజీ వేంకటేశ్వర స్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించగా, స్వామివారి తీర్థప్రసాదాలను భక్తులు స్వీకరించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలు భక్తులతో కితకితలు ఆడింది, జిల్లా నలుమూలల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ.. శ్రీ శ్రీ శ్రీ త్రిదండి చినజీయర్ స్వామి వారి మంగళా శాసనాలతో పాటు, తెలంగాణ రాష్ట్ర కార్మికశాఖ మంత్రివర్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి ప్రత్యేక శ్రద్ధ, కృషితో ఆలయ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని తెలిపారు. త్వరలో జీయర్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా%-%వైద్య సేవలను విస్తరించే దిశగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు, ఇక సమీప భవిష్యత్తులో ఋష్యమూక పర్వతం ప్రాంతం మరింత అభివృద్ధి చెంది ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రంగా నిలుస్తుందనే నమ్మకం వ్యక్తం చేశారు కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





సూర్య www.suryaa.com
గురువారం 06 నవంబర్ 2025

### కోల్ ఇండియాలో తమ ప్రతిభను ప్రదర్శించి

# సంస్థకు పేరు ప్రఖ్యాతలు తేవాలి

### ముగిసిన కంపెనీ స్థాయి సాంస్కృతిక కళాకారుల ఎంపిక పోటీలు-బహుమతులను ప్రధానం చేసిన జిఎం రాధాకృష్ణ

**మందమర్రి, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి సంస్థ సాంస్కృతిక సంపదను సమృద్ధి చేయడంతో పాటు ఉద్యోగుల ఆనందం, సామాజిక ఐక్యత పెరుగుదల కోసం కళాకారులకు ఈ కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని, తమ ప్రతిభను ప్రదర్శించి సింగరేణి సంస్థకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ అన్నారు. వర్క్ పీపుల్స్ స్పోర్ట్స్ %౭% గేమ్స్ అసోసియేషన్ (కల్చరల్) ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి గాను ఏరియాలోని సింగరేణి సీఈఆర్ క్లబ్ లో నిర్వహించిన సింగరేణి కంపెనీ స్థాయి సాంస్కృతిక కళాకారుల ఎంపిక పోటీలు బుధవారం ముగిసాయి. 21 సాంస్కృతిక కళలతో రెండు రోజుల పాటు కొనసాగిన పోటీలకు 11 ఏరియాల నుండి 250 మంది సింగరేణి కళాకారులు పాల్గొన్నారు. ఇందులో నృత్యం, గీతం, హ్యూమరస్ స్కిట్, భజన, గజల్, కూచిపూడి, భరతనాట్యం వంటి విభిన్న అంశాలపై పోటీలు నిర్వహించారు. సింగరేణి ఉద్యోగుల కళా ప్రదర్శనలు ఆధ్యాంతం వీక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. పోటీల అనంతరం నిర్వహించిన బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమానికి ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ ఏరియా ఉన్నతాధికారులు, యూనియన్ ప్రతినిధులతో కలిసి హాజరై, విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఏరియా జిఎం ఎన్ రాధాకృష్ణ మాట్లాడుతూ సింగరేణి కళాకారులు, క్రీడాకారులు కోలిండియా స్థాయిలో జరిగే క్రీడా పోటీల్లో, సాంస్కృత కార్యక్రమాల్లో రాణించి, సింగరేణి ఖ్యాతిని చాటాలని తెలిపారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల ఉద్యోగుల సంక్షేమ కొరకు నిరంతరం కృషి చేస్తూ, ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తుందని వివరించారు. ఉద్యోగుల ఆరోగ్య, శారీరక, మానసిక ఉల్లాసం కొరకు ఇలాంటి సాంస్కృతిక కార్యక్రమాలు చేపడుతుందన్నారు. కంపెనీ లెవెల్ సాంస్కృతిక పోటీలు నిర్వహించడం ఆనందంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. గెలుపొందిన కళాకారులు కోలిండియా స్థాయి పోటీల్లో తమ ప్రతిభ ప్రావీణ్యాలను కనబరిచి, బహుమతులు సాధించి, సింగరేణికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షించారు. మందమర్రి, బెల్లంపల్లి ఏరియా ఎన్ శ్రీనివాస్ బృందం ఫోక్ డాన్స్ లో మొదటి బహుమతి గెలుపొందడం సంతోషకరమని ఈ సందర్భంగా వారిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శి శైలేంద్ర సత్యనారాయణ, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్, ఏరియా క్రీడల గౌరవ కార్యదర్శి, సీనియర్ పిఓ ఎం కార్తీక్, ఏరియాల క్రీడా సూపర్వైజర్లు డి జాన్ వెస్లీ, సిహెచ్ అశోక్, ఎం నరేందర్ రెడ్డి, పరస శ్రీనివాస్, హెచ్ రమేష్, ఏరియా క్రీడల సంయుక్త కార్యదర్శి శివకృష్ణ, అన్ని ఏరియాల కల్చరల్ కోఆర్డినేటర్లు, కళాకారులు, యూనియన్ నాయకులు పాల్గొన్నారు.









### ధాన్యం కొనుగోలు కేంద్రం సద్వినియోగం చేసుకోవాలి ఏఎంసీ చైర్మన్ సోమా భీం రెడ్డి

**మామడ నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏఎంసీ చైర్మన్ సోమా భీం రెడ్డి అన్నారు. మామడ మండలం పొన్కల్ గ్రామంలో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సన్నరకం వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం ప్రారంభించారు. ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్‌కు రూ. 2,389, సాధారణ రకానికి రూ2.369 మద్దతు ధర ఇస్తుందన్నారు. ధాన్యాన్ని దళారులకు విక్రయించవద్దని సూచించారు. ఇందులో వైస్ చైర్మన్ ఈటెల శ్రీనివాస్, ఏనుగు లింగారెడ్డి,భుజంగ శ్రీనివాస్ రెడ్డి ,లింగన్న,కాలగిరీ గంగారెడ్డి,పడాల శ్రీనివాస్,రెడ్డి నర్సరెడ్డి,రైతులు పాల్గొన్నారు.



# శ్రీరాంపూర్ ఏరియాలో తనిఖీ బృందం పరిశీలన




**శ్రీరాంపూర్, నవంబర్ 05, సూర్యా మేజర్ న్యూస్:**

శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో 5 స్టార్ రేటింగ్ మూల్యాంకన, తనిఖీ బృందం బుధవారం పరిశీలన కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి కోల్ కంట్రోల్ ఆఫీసర్ ప్రాంతీయ కార్యాలయం, నాగ్‌పూర్ రాజేంద్ర చోలే, శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్, బెల్లంపల్లి రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ రఘుకుమార్, రామగుండం రీజియన్ సేఫ్టీ జనరల్ మేనేజర్ మధుసూదన్, జనరల్ మేనేజర్ టి జి జి ఈ ఎన్ సి ఓ పి.





మోహన్ రావు, ఎన్ఐటి వరంగల్ ప్రొఫెసర్ పి. శ్రీధర్ ఓ ఎస్ డి కోల్ కంట్రోల్ ఆఫీసర్ ప్రాంతీయ కార్యాలయం, కొత్తగూడెం ఎ. కృష్ణమోహన్ రావు పాల్గొన్నారు. శ్రీరాంపూర్ ఏరియా జనరల్ మేనేజర్ మునిగంటి శ్రీనివాస్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కమిటీ సభ్యులకు సింగరేణి సంస్థలో అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు, గనులలో తీసుకుంటున్న భద్రతా చర్యలు, కార్మిక సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ చర్యల గురించి వివరించారు. కమిటీ సభ్యులు ఈ సందర్భంగా ఆర్కే-6 యూనిట్ రికార్డులను పరిశీలించారు. కమిటీ సభ్యులు సింగరేణి సంస్థ గనుల భద్రతా ప్రమాణాలు నిర్వహణ పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ టు జిఎం ఎన్ సత్యనారాయణ, గుర్తింపు సంఘం బ్రాంచ్ సెక్రటరీ బాజీ సైదా, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షులు కే వెంకటేశ్వర్ రెడ్డి, ఏజీఎం ఫైనాన్స్ బీభత్సా, ఆర్కే 7 గ్రూప్ ఏజెంట్ కుర్మ రాజేందర్, ఇందారం ఉపరితల గని ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏ వెంకటేశ్వర రెడ్డి, ఆర్కె 5, 6 గ్రూప్ ఏజెంట్ శ్రీధర్, ఇంచార్జ్ ఏరియా ఇంజనీర్ సాంబశివరావు, డీజీఎం లు ఎస్ అనిల్ కుమార్, ఆనంద్ కుమార్, విజయ్ కుమార్, హరి నారాయణ, డివై సిఎంఓ డాక్టర్ పి రమేష్ బాబు, లా అధికారి యం మల్లేష్, ఆర్కే 6 గని ఇంచార్జ్ మేనేజర్ శ్రీనివాస్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, ఏరియా సర్వే అధికారి నర్సింగ రావు, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, ఎన్విరాన్మెంటల్ అధికారి హనుమాన్ గౌడ్, ఐటీ ప్రోగ్రామర్ శ్రీనివాస్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# పదవీ విరమణ పొంది సొంతూరు వచ్చిన రిటైర్డ్ ఆర్మీకి ఘన స్వాగతం

**కాగజ్నగర్, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్:**

బుధవారం రోజున బిప్లవ్ కుమార్ సర్కార్ భారతదేశ సైనికుడిగా సుబేదార్ హోదాలో రెజిమెంట్ 45 క్యావలరీ నందు 28 సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకుని చివరి పోస్టింగ్ పంజాబ్ పటియాల నుండి పదవి విరమణ పొంది తన సొంత గ్రామమైన కాగజ్ నగర్ మండలంలోని విలేజ్ నెంబర్ 12 రాంనగర్ ఇస్గాగావ్ కు రావడం జరిగింది. వీరికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ సందర్భంగా రిటైర్డ్ ఆర్మీ అసోసియేషన్ కొమురం భీం జిల్లా అధ్యక్షులు శివకుమార్ పూలమాలతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మిఠాయిలు పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుబేదార్ బిప్లవ్ కుమార్ సర్కార్ దేశానికి అందించిన సేవలు అమూల్యమైనవి. వారు తమ యవ్వనాన్ని, శక్తిని, జీవితాన్ని దేశ రక్షణ కోసం అంకితం చేశారు. సైనికుడిగా, అధికారిగా తను ప్రదర్శించిన ధైర్యం, నిబద్ధత, త్యాగం మనందరికీ ఎంతో ఆదర్శప్రాయం. ? ఆయన నిస్వార్థ సేవ సరిహద్దుల్లో మన దేశం సురక్షితంగా ఉండటానికి కారణమైంది. ? తను కమాండ్ చేసిన ప్రతి సందర్భంలోనూ, తమ సహచర సైనికులకు స్ఫూర్తిని ఇచ్చారు. ?వారు తీసుకున్న ప్రతి కఠిన నిర్ణయం వెనుక, దేశం పట్ల వారికున్న అపారమైన ప్రేమ విశ్వసనీయత ఉందన్నారు. సుబేదార్ బిప్లవ్ కుమార్ సర్కార్ వారి సర్వీసులో?ఎన్నో విజయాలు, కొన్ని సవాళ్లు, మరెన్నో మధుర జ్ఞాపకాలతో నిండిన ఈ సైనిక జీవిత ప్రయాణం నేటితో ముగిసింది. కానీ ఇది ఒక ముగింపు కాదు నూతన అధ్యాయానికి ఆరంభం మాత్రమే. మీరు పనిచేసిన ప్రతి క్షణాన్ని నీ అనుభవం, మీ నాయకత్వం మాటలతో చెప్పలేం అని అన్నారు సుబేదార్ బిప్లవ్ కుమార్ సర్కార్, మీరు ఇకపై మీ కుటుంబంతో, మిత్రులతో ఎక్కువ సమయం గడపాలని, కొత్త ఉత్సాహాలను, అభిరుచులను అన్వేషించాలని, సంతోషంగా, ఆరోగ్యంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం. నువ్వు భారత సైన్యానికి అందించిన అద్భుతమైన సేవకు మరొక్కసారి ధన్యవాదాలు తెలుపుతూ. ?నువ్వు దీర్ఘాయుష్షు, ఆరోగ్యం మరియు ఆనందంతో కూడిన నూతన జీవితాన్ని గడపాలని కోరుకుంటూ. జై హింద్! అని హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో ఎక్స్ సర్వీస్మెన్ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులు పియూష్ మండల్, ఆడిటర్ దీపక్ గైన్, సత్యజిత్ రాయ్, కార్యదర్శి విశ్వజిత్, అడ్వైజర్ సుశాంత్ బుర్మాన్, శివపాడా, అభిమానులు బంధువులు ఉన్నారు.



# యూనియన్ ఎన్నికలను అడ్డుకునే ఎస్పీఎం యాజమాన్య వైఖరిని ఖండించండి-కార్మిక సంఘం

**కాగజ్నగర్ టౌన్ నవంబర్ 5 సూర్యా మేజర్ న్యూస్**

సిర్పూర్ పేపర్ మిల్స్ యూనియన్ ఎన్నికలను అడ్డుకునేందుకు ఎస్పీఎం (జే.కే) యాజమాన్యం హైకోర్టును ఆశ్రయించడం ప్రజాస్వామ్యానికి వ్యతిరేకమని సిర్పూర్ పేపర్ మిల్స్ ఎంప్లాయీస్ యూనియన్ (రిగి. నం. ఈ 966) నాయకులు తీవ్రంగా విమర్శించారు. గత సంవత్సరం నుండి యూనియన్ ఎన్నికల ప్రక్రియ కొనసాగుతున్నదని, ఆదిలాబాద్ డిప్యూటీ లేబర్ కమిషనర్‌ను (డీఎల్‌సీ) ఎన్నికల అధికారిగా నియమించి నవంబర్‌లో సీక్రెట్ బ్యాలెట్ పద్ధతిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. ఈ సమయంలో యూనియన్ల అర్హతపై వివాదం సృష్టిస్తూ హైకోర్టులో పిటిషన్ వేశారంటే, అది ఎన్నికల ప్రక్రియను ఉద్దేశపూర్వకంగా అడ్డుకోవడమే అని పేర్కొన్నారు. యూనియన్ వైస్ ప్రెసిడెంట్ అంబాల ఓదెలు మాట్లాడుతూ, ఎస్పీఎం యాజమాన్యం మొదటి నుండి కార్మిక సంఘాల ఎన్నికలను అడ్డుకునే విధానాన్ని అవలంబిస్తోంది. కార్మిక వ్యతిరేక ఒప్పందాలు, హక్కుల కోతలతో కార్మికులను నొక్కిపెట్టే ప్రయత్నం చేస్తో ంది. ఏ యూనియన్‌కు అర్హత ఉన్నదీ, లేనిదీ నిర్ణయించేది యాజమా న్యం కాదుబీ అది లేబర్ శాఖ అధికారం" అన్నారు. ఎన్నికలపై హైకోర్టులో పిటిషన్ వేయడం లేబర్ డిపార్ట్‌మెంట్ పనిలో జోక్యం చేసుకోవడం అవుతుందని, ఇది కార్మిక చట్టాలకు విరుద్ధం అని ఆయన పేర్కొన్నారు. "హైకోర్టు పిటిషన్ నం. 32597/2025 పై మా యూనియన్ గట్టి కౌంటర్ ఇస్తుంది. అవసరమైతే కేసులో ఇంప్లీడ్ అయ్యి బలమైన వాదనలు వినిపిస్తాము. ఎన్నికలు తప్పకుండా జరుగుతాయి. చివరకు విజయం కార్మికులదే అవుతుంది" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రెస్ మీట్‌లో వైస్ ప్రెసిడెంట్ గోగర్ల కన్నయ్య, జనరల్ సెక్రటరీ జీ. రాగులయ్య, నాయకులు బి. భూమయ్య తదితరులు పాల్గొన్నారు.



### సరిహద్దులో అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపాలి - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**బేల, నవంబర్ 5, సూర్య మేజర్ న్యూస్ :**

బేల పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పరిశీలించరు. పోలీస్ స్టేషన్ ఆవరణను పరిశుభ్రతతో ఉంచాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితుల పట్ల గౌరవంగా వ్యవహరిస్తూ, సత్వర పరిష్కారానికి కృషి చేయాలని అన్నారు. జాతీయ రహదారి ఉన్నందున ప్రతిరోజు వాహన తనిఖీలు నిర్వహిస్తూ ప్రమాదాలను నివారించాలని సూచించారు. సాయంత్రం సమయాలలో ప్రత్యేకంగా డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహిస్తూ ద్విచక్ర వాహన ప్రమాదాలను అరికట్టాలని సూచించారు. గంజాయి సమాచారం, గంజాయి రవాణా, గంజాయి పండించడం లాంటి వాటి సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామాలలో గ్యాంబ్లింగ్, గేమింగ్ లాంటివి జరగకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆదిలాబాద్ డిఎస్పి ఎల్ జీవన్ రెడ్డి, బేల ఎస్సై ఎల్ ప్రవీణ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.